రిజర్వేషన్ల రద్దుకే సుప్రీం తీర్పు

- మాలలంతా ఉద్యమించాల్సిన అవసరం ఉంది
- ఎమ్మెల్యేలు వివేక్ వెంకట్‌స్వామి, కేఆర్.నాగరాజు

ఇది ఎమ్మార్పీఎస్‌కు అనుకూలం కాదు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్ వెంకట్‌స్వామి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 6 : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రిజర్వేషన్ల రద్దు కోసమే తప్ప ఎమ్మార్పీఎస్‌కు అనుకూలం కాదని, దీన్ని ప్రజలంతా గమనించాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. స్థానిక రిధికా హోటల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ తీర్పు ఎమ్మార్పీఎస్‌కు వ్యతిరేకంగా ఎస్సీలను విభజించి పాలించాలనే ఆలోచనతోనే ఉందన్నారు. మాలలకు న్యాయం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. జాతికి ఆపద వచ్చిందని, ఆదుకునేందుకు మాలలంతా ఐక్యమై కలసి రావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మాట్లాడుతూ మాలల్లో నెలకొన్న అనైక్యతే సమస్యలకు కారణమని, జాతి ఏకమైతే ఏదైనా సాధించవచ్చన్నారు. అనుములపురి జానకిరాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ సర్వయ్య, టీమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిగంబర్ కాంబ్లీ, మాల, మాల ఉద్యోగ సంఘాల నాయకుడు తలమల్ల హాసేన్, ఎర్రమళ్ల రాములు, జంగం కరుణాకర్, అనుములపురి కృష్ణ, వీర్జాల వేణు బలరాం, వెంకటేశ్వర్లు, బొల్లెద్దు దశరథ, రత్తయ్య, కట్ల మురళి, కట్ట సైదులు, అశోద రవి ఉన్నారు.

కృష్ణమూర్తికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నివాళి

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 6 : మండల పరిధిలోని ఎండ్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఉయ్యాల కృష్ణమూర్తి మృతి చెందగా, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కుంట్ల సుదర్శన్‌రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్, బుడిగె నవీన్‌గౌడ్, ఉయ్యాల రవిమూర్తి, జాన్యయ్య, సత్యమూర్తి, లింగయ్య, రామకృష్ణ, సందీప్ పాల్గొన్నారు.

పుష్పలతకు నివాళి

సూర్యాపేటటౌన్ : బీఆర్ఎస్ యువజన నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ పెద్ద అక్క జిల్లా కేంద్రానికి చెందిన సోమగాని పుష్పలత అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులున్నారు.

అమరవీరుల త్యాగాలతో ఎరుపెక్కిన ఎర్రజెండా : సీపీఐ

మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి

గరిడేపల్లి, అక్టోబర్ 6 : అమరవీరుల త్యాగాలతో ఎర్రజెండా ఎరుపెక్కిందని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామంలో ఆదివారం జరిగిన దివంగత సీపీఐ నేత దాసరి రామకృష్ణ సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో గన్నా చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ధూళిపాళ ధనుంజయనాయుడు, గుండు వెంకటేశ్వర్లు, కడియాల అప్పయ్య, పందిరి నాగయ్య, ఎల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి : సీపీఎం

మాట్లాడుతున్న పారేపల్లి శేఖర్‌రావు

నేరేడుచర్ల, అక్టోబర్ 6 : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, అన్నదాతల ఖాతాలో రైతుభరోసా జమ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. స్థానిక అరిబండి భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన పార్టీ మహాసభలో ఆయన హాజరై మాట్లాడారు. రైతులు, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. సమావేశంలో కుంకు తిరపతయ్య, కొదమగుండ్ల నగేశ్, ఎడ్ల సైదులు, ఆనగంటి మీయ్య, రుద్రమ్మ, గుర్రం ఏసు, పొనుగోటి శ్రీనివాస్‌రావు, బుల్లి శ్రీను, వెంకటేశ్వర్లు ఉన్నారు.

రామకృష్ణ మృతి బాధాకరం : బీఆర్ఎస్

నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి, అక్టోబర్ 6 : కామ్రేడ్ దాసరి రామకృష్ణ మృతి బాధాకరమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్ అన్నారు. మండలంలోని కల్మెల్‌చెర్వు గ్రామంలో ఆదివారం రామకృష్ణ, శీలం వెంకట్ నర్సిరెడ్డి చిత్రపటాలకు ఆయన నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ కుక్కునూరి అంజయ్య, పోతురాజు చంద్రయ్య, షేక్ దస్తగిరి, కంబాలపల్లి వెంకటనారాయణ, వట్టి ఎల్లయ్య యాదవ్, బచ్చలకూరి శ్రీను, సీతారాంరెడ్డి, శంకర్‌నాయక్, లక్ష్మయ్య, షేక్ నన్నెసాబ్ ఉన్నారు.

ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

నూతనకల్, అక్టోబర్ 6: మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో నేడు జరిగే ప్రజావాణి కార్యాక్రమానికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభవుతుందని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331783-All

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202. NT-338782

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
పూర్తి వివరాలకు: నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | ఉమగోని: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులి: 9182777638

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

- బాల త్రిపురసుందరీ దేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత
- ప్రజా ప్రతినిధుల ప్రత్యేక పూజలు


అశోక్‌నగర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దంపతులు


మాదారంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

రామగిరి, అక్టోబర్ 6: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లాలోని పలు మండపాల వద్ద భక్తులు, భవానీ దీక్ష స్వాము లు ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేశారు.

మిర్యాలగూడలో ఎమ్మెల్యే పూజలు

మిర్యాలగూడ : పట్టణంలోని అశోక్‌నగర్‌లో ఆదివారం నిర్వహించిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆయన వెంట కాంగెస్ నాయకులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ పూజలు

శాలిగౌరారం : మండలంలోని మాదారం కలాన్ గ్రామంలో దుర్గా భవానీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి ఆదివారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, నాయకులు కట్టా వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తేజస్వి, రమేశ్, అనంతుల సత్యనారాయణ, తీగల వెంకన్న, శేఖర్‌రెడ్డి, చింతల శంకర్, సైదులు, వంశి పాల్గొన్నారు.

సాయిదత్త ఆశ్రమంలో చండీ హోమం

మిర్యాలగూడ: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక రైల్వే కాలనీలోని సాయిదత్త ఆశ్రమంలో ఆదివారం టీటీడీ వేద పండితుడు పీసపాటి లక్ష్మీగణపతిశాస్త్రి ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్, ప్రతాప్, మట్టయ్య, సోమన్న, జానకిరాముడు, జగన్నాథరావు, సత్యనారాయణ, చంద్రకళ, పద్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయాభివృద్ధికి కృషి

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రాక్‌హిల్స్ కాలనీలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

రామగిరి, అక్టోబర్ 6: నల్లగొండ జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి గుట్టపై ఉన్న దుర్గామాత ఆలయానికి గతంలో తాను ప్రకటించిన రూ.50లక్షలతో పాటు మరిన్ని నిధులతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతానని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రాక్‌హిల్స్‌కాలనీ, బ్రహ్మంగారి గుట్ట, 7వ వార్డు దుప్పలపల్లిరోడ్డు, పద్మనగర్‌తోపటు పలుకాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాల వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందుకు రాక్‌హిల్స్‌కాలనీలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఆయన వెంట రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, మున్సిపాల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కౌన్సిలర్ మారగోని భవానీ గణేశ్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రేగట్టె మహేందర్‌రెడ్డి, వివేక్‌రెడ్డి పాల్గొన్నారు.

కంఠ మహేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, అక్టోబర్ 6 : కట్టంగూర్‌లో నిర్వహించిన కంఠమహేశ్వరస్వామి ఉత్సవాల్లో ఆదివారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి కంఠమహేశ్వస్వామి కల్యాణం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు తరాల బలరాములు, తండు సైదులు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, వడ్డె సైదిరెడ్డి, పెద్ది బాలనర్సయ్య, దాసరి సంజయ్‌కుమార్, గుర్రం సైదులు, రెడ్డిపల్లి మనోహర్, గోగు సైదులు, పోగుల అంజయ్య, పోగుల నర్సింహ పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి పూజలు

పూజలు నిర్వహిస్తున్న సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నర్సింహారెడ్డి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 6 : మండలంలోని గోపలాయపల్లి వారిజాల వేణుగోపాల స్వామి ఆలయాన్ని ఆదివారం సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి ఎల్. నర్సింహారెడ్డి, హార్టికల్చర్ కమిషనర్ లోక వెంకట్‌రెడ్డి, బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహారెడ్డి సందర్శించారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట అడ్వకేట్ మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

ఘనంగా ఆర్ఎస్ఎస్ దశాబ్ది ఉత్సవాలు

కవాతు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

రామగిరి, అక్టోబర్ 6: ఆర్ఎస్ఎస్ దశాబ్ది ఉత్సవాలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సంఘ్ సేవకులు పాతబస్తీ, రామగిరిలోని ఆర్యసమాజ్ నుంచి ఎన్జీ కళాశాల వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్జీ కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో సామాజిక సమరత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. 99 సంవత్సరాలుగా దేశంలో సాంస్కృతిక భిన్నత్వంలో ఏకత్వాన్ని చూస్తున్నామన్నారు. 1925లో విజయ దశమి రోజు ప్రారంభమైన సంఘం 99 ఏండ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. సామరస్యత, కుటుంబ వ్యవస్థ, పర్యావరణం, స్వదేశీ, నాగరిత అంశాలతో పంచ పరివర్తన్ పేరుతో సంకల్పం తీసుకుని ముందుకు సాగుతుందన్నారు. దేశంలో ఎక్కడ విపత్తులు వచ్చినా సంఘ్ కార్యకర్తలు సేవలందిస్తున్నారని తెలిపారు. అంతకు ముందు విజయదశమిలో భాగంగా ఆయుధ పూజ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రముఖులు గార్లపాటి వెంకటయ్య, గుండ్ల అంజిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నకిరేకల్, అక్టోబర్ 6 : స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు వంట రామలింగం, కార్యదర్శి కందుల సోమయ్య, ప్రచార కార్యదర్శి శివ కోటి ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాలక్ష్మి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించే శిబిరానికి హెల్త్‌కార్డు ఉన్న రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నకిరేకల్ : సమ్మేళనంలో పాల్గొన్న శివరంజని విద్యామందిర్ పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నకిరేకల్, అక్టోబర్ 6 : పట్టణంలోని శివరంజని విద్యామందిర్ హైస్కూల్‌లో 2002-03 బ్యాచ్ టెన్త్ పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ భూపతి సత్తయ్య, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చౌగోని శ్రీను, నరేందర్, పోతుల వెంకన్న, తండు వెంకన్న, కొండ కవిత, సునీత, నవ్య, స్వర్ణలత, ఏడాకుల సంతోశ్, చౌగోని శ్రవణ్, మల్లేశ్, మహేశ్, రాజు, సైదులు పాల్గొన్నారు.

ఢిల్లీ పెద్దల జేబులు నింపేందుకే మూసీ ప్రక్షాళన

- గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 6 : ఢిల్లీ పెద్దల జేబులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం లక్షన్నర కోట్లతో మూసీ ప్రక్షాళన చేపడుతోందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల జీవితాలను రేవంత్‌రెడ్డి సర్కార్ అస్తవ్యస్తం చేసిందని, నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మూసీ ప్రక్షాళనపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏ ప్రాజెక్టుకైనా డీపీఆర్ ముఖ్యమని ఇంత పెద్ద బడ్జెట్‌తో చేపట్టబోతున్న మూసీ ప్రక్షాళనకు డీపీఆర్ ఎక్కడని ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టు డీపీఆర్ ఫైనల్ కాకుండానే పేదల ఇండ్లు ఎందుకు కూలుస్తున్నారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో కాళేశ్వరం జలాలతో రాష్ట్రంలోనే అత్యధిక ధాన్యం పండించింది ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులే అని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వెళితే రేవంత్‌రెడ్డి హయాంలో విధ్వంసం రాజ్యమేలుతుందని విమర్శించారు.

బెల్ట్ షాపుల నిర్మూలన కమిటీలు

చండూరు, అక్టోబర్ 6 : గ్రామాల్లో మద్యం బెల్ట్ దుకాణాల నిర్మూలనకు ప్రత్యేకంగా కమిటీలు వేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొరివి ఓంకారం అన్నారు. ఆదివారం మండలంలోని గోళ్లగూడెం గ్రామంలో జరిగిన సమావేశంలో గ్రామ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓంకారం మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపులు, గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు జరుగకుండా కమిటీ సభ్యులు చూడాలని, ఈ విషయమై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో మాజీ సర్పంచులు సాపిడి రాములు, అబ్బనబోయిన లింగయ్య, భూతరాజు ఆంజనేయులు, బొమ్మరబోయిన సైదులు, మాజీ ఎంపీటీసీలు కావలి ఆంజనేయులు, ఇరిగి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్టడీ హాల్‌కు పుస్తకాలు అందజేత

నకిరేకల్, అక్టోబర్ 6 : స్థానిక వాసవీ కళాశాలలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్, వాసవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత స్టడీహాల్‌కు పట్టణానికి చెందిన సింగరి రాములు ఆదివారం పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కర్నాటి నరేశ్, బ్రహ్మదేవర నరేశ్, మట్టిపల్లి కృష్ణప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

గీత కార్మిక సంఘం కార్యవర్గం ఎన్నిక

చిట్యాల, అక్టోబర్ 6 : సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా కొంపెల్లి శ్రీనివాస్, మండలాధ్యక్షుడిగా పంతంగి వెంకన్న ఎన్నికయ్యారు. ఆదివారం చిట్యాలలోని కంఠమహేశ్వర స్వామి ఆలయం వద్ద సంఘం జిల్లా అధ్యక్షుడు పరిటాల రవి ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కాసుల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శిగా బొడ్డు శంకర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కనకదుర్గ దేవాలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు, చిట్యాల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మారగోని రమేశ్, కోశాధికారి రేగులగడ్డ నర్సింహ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ : మాజీ ఎమ్మెల్యే కిశోర్


బీమా చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నూతనకల్, అక్టోబర్ 6 : బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మరికంటి వీరస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. వీరస్వామికి పార్టీ సభ్యత్వం ఉండడంతో రూ.2లక్షల బీమా చెక్కు మంజూరైంది. అతడి సతీమణి సంతోషకు తిరుమలగిరిలోని నివాసంలో ఆదివారం చెక్కు అందించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, మాజీ జడ్పీటీసీ గుగులోతు నర్సింగ్‌నాయక్, మాజీ సర్పంచ్ చూడి లింగారెడ్డి, బత్తుల సాయిల్, గాడ్దుల లింగరాజు, గాజుల తిరుమలరావు, జటంగి సతీశ్ తదితరులున్నారు.

సూర్యాపేటలో అట్ల బతుకమ్మ

- హాజరైన టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

సూర్యాపేట వాసవీ ఆలయంలో బహుమతి ప్రదానం చేస్తున్న టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

కాలిఫోర్నియాలో బతుకమ్మ అడుతున్న నేరేడుచర్ల మహిళలు

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 6 : జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంతో పాటు వేదాంత భజన మందిరంలో ఐదో రోజు అట్ల బతుకమ్మ వేడుకలను మహిళలు నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి పాల్గొని మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో వేదాంత భజన మందిర అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర్ రావు, అర్చకులు ధరూరి సింగారాచార్యులు, రాఘవాచార్యులు, హేమలత, ప్రేమలత, మౌనిక, బిందు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాలిఫోర్నియాలో బతుకమ్మ

నేరేడుచర్ల : అమెరికా దేశంలోని కాలిఫోర్నియాలోని సాన్‌రామన్‌లో నేరేడుచర్లకు చెందిన మహిళలు బతుకమ్మ వేడుకులను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దొంతిరెడ్డి కవిత, అలుగుబెల్లి నిహారిక, కొణతం విజయలక్ష్మి, కన్మంతరెడ్డి సౌజన్య, మాధవి, సాహితి, సింధు, శైలజ, మనోజ్ఞ, దీప్తి, అధిర తదితరులున్నారు.

కెనడాలో..

సూర్యాపేటటౌన్ : కెనడా దేశంలోని బ్రిటిష్ కొలంబియా రాష్ట్రంలోని లాంకోవర్ సిటీలో జిల్లా కేంద్రానికి చెందిన యువతులు బతుకమ్మ ఆడారు.

వివిధ దుకాణాల్లో అమ్మకాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

మోడల్ స్కూల్ విద్యార్థుల ఇంటర్న్‌షిప్

నడిగూడెం, అక్టోబర్ 6 : మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ఆదివారం వృత్తి విద్యలో భాగంగా రిటైల్, ట్రేడ్‌కు సంబంధించిన ఇంటర్న్‌షిప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు దసరా సెలవుల్లో పది రోజుల పాటు వివిధ దుకాణాలు, స్టోర్స్‌లో ఇంటర్న్‌షిప్ చేస్తారని వివరించారు. దీని వల్ల విద్యార్థులకు ప్రయోగపూర్వక పరిజ్ఞానం వస్తుందన్నారు. విద్యార్థులు నిజ జీవితంలో సొంతంగా నిలబడేందుకు ఉపయోగపడతుందని, విద్యార్థులు ఈ ఇంటర్న్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఇంటర్న్‌షిప్‌నకు ఉపాధ్యాయులు మధు, విజయరాణి పర్యవేక్షణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బహుజన కళలను కాపాడాలి : జూలూరు

మునగాల, అక్టోబర్ 6 : బహుజన కళలు, సంస్కృతిని కాపాడుకోలేకపోతే బహుజన కులాల అస్తిత్వమే కనుమరుగైపోతుందని రాష్ట్ర సాహిత్య అకాడమి మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. మండల పరిధిలోని రేపాల గ్రామ వెలుగు నాట్యమండలి వ్యవస్థాపక సభ్యుడు, కళాకారుడు, రచయిత మాచర్ల రామయ్య సంస్మరణ సభలో ఆదివారం ఆయన హాజరై పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నాటక రంగంలో రామయ్య సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో వెలుగు నాట్యమండలి అధ్యక్షుడు మొగిలిచర్ల సత్యనారాయణ, కార్యదర్శి సారిక, పెద్దరామయ్య, బెజవాడ సీతారాములు, కృష్ణయ్య, రేపాకుల కోటయ్య పాల్గొన్నారు.

స్నేహితురాలికి ఆర్థికసాయం

సూర్యాపేటటౌన్, అక్టోబర